తెలంగాణ రైతాంగ సాయుధపోరాటం

# భీమిరెడ్డి నరసింహారెడ్డి అనుభవాలు




సంపాదకుడు
ఎలికట్టె శంకర్‌రావు

*తెలంగాణ రైతాంగ సాయుధపోరాటం*

# *భీమిరెడ్డి నరసింహారెడ్డి అనుభవాలు*

సలహాదారు

డాక్టర్ నోముల సత్యనారాయణ

సంపాదకుడు

ఎలికట్టె శంకర్‌రావు


నోముల సాహిత్య సమితి

నల్లగొండ

*తెలంగాణ రైతాంగ సాయుధపోరాటం*

*భీమిరెడ్డి నరసింహారెడ్డి అనుభవాలు*

సంపాదకుడు:
ఎలికట్టె శంకర్‌రావు

మొదటి ముద్రణ:
జూన్, 2012

పుస్తకాలకు:
ఎన్ఎస్ అరుణ
206, సాయిటవర్స్
నాగార్జునకాలనీ, నల్లగొండ
9346359268
ఇంకా
ప్రముఖ పుస్తకాల దుకాణాలు

ముద్రణ:
విష్ణ కంప్యూటర్ సర్వీసెస్
(డిజైనర్స్ & మల్టీకలర్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్)
నల్లకుంట, హైదరాబాద్-500 044
ఫోన్: 040-27677078, 27676910

ధర : ` 150

## ఒక్కొక్క అడుగు

ఆంధ్రమహాసభలతో నా పరిచయం ........21
రెడ్డిహాస్టల్‌లో ఫ్రీషిప్ సంపాయించాను........23
వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం........26
కొండా వెంకటరంగారెడ్డి మళ్లీ గెలిచారు........29
'తుమ్ గులామ్ హో'........31
భువనగిరిలో ఆంధ్రమహాసభ........34
పోటీ ఆంధ్రమహాసభ........38
కోసుకు వీసం...........41
సంఘం జెండా ఎగిరింది........46
అయిలమ్మకు అండగా నిలిచాం........51
మీజాన్ పత్రిక స్పందించింది........56
సాయుధ పోరాట ప్రారంభఘట్టం........58
తొలి ప్రజాపోరాటం........62
భూమి సమస్య మా దృష్టికి వచ్చింది.......66
ఆంధ్రనాయకులు గందరగోళ పరిచారు........70
సాయుధ దళాల ఏర్పాటు........81
ఆంధ్రకమిటీ తప్పుడు పంథాతో రాజీపడ్డాం.....86
అడవిలోకి వెళ్లాను........91
వారే పోరాట విరమణ ప్రకటన చేశారు........95

గాంధీ నెహ్రూలకు చెక్క భజన చేశారు........104
చరిత్రను రికార్డు చేయలేదు........107
అర్థం లేని విమర్శలు........112
సుందరయ్య నన్ను సహించలేదు........116
పోరాటం ఎన్నో ఫలితాలనిచ్చింది........119

## పోరాట గాథలు

వీరతెలంగాణ సాయుధ పోరాట స్మృతులు....120
వీరవనిత అయిలమ్మ..........127
కాచుకో ఊదరబాంబు దెబ్బ!........131
కొమరయ్య వీర మరణం........135
విప్లవ కిశోరం యాదగిరి........139
యోధుడు కామ్రేడ్ ఏసిరెడ్డి........144
ఆయువుపట్టు........146
కదనరంగంలో జంట హృదయాలు........164

# ఆంధ్రమహాసభలతో నా పరిచయం

ఆంధ్రమహాసభ మొదటిసారిగా తెలంగాణా ప్రజలను నిజాంకు, భూస్వామ్య వర్గానికి వ్యతిరేకంగా సాయుధ ప్రతిఘటన వైపు నడిపించింది. తెలంగాణా ప్రజలను చైతన్యవంతులుగా చేయటంలో ప్రధాన పాత్ర వహించింది. ఆంధ్రమహా సభలతో నా పరిచయం తొమ్మిదవసభతో ప్రారంభమైంది. 22, 23, 24 మే 1942లో వరంగల్లు జిల్లా ధర్మవరంలో జరిగిన తొమ్మిదవ మహాసభకు నేను వెళ్లాను.

ఈ సభకంటే ముందు జరిగిన ఏడు, ఎనిమిదవ సభలకు ఆంధ్రమహాసభలో తీవ్రవాదులుగా పేరున్న మందుముల రామచంద్రరావు, రావి నారాయణరెడ్డి అధ్యక్షులుగా ఉన్నారు. ఈ తొమ్మిదవ ఆంధ్రమహాసభకు పాతతరం నాయకుడుగా, మితవాదిగా పేరున్న మాదిరాజు రామకోటేశ్వరరావు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ మహాసభ నాటికి రావి నారాయణరెడ్డి ఇంకా కొందరు యువకులు కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం పొందారు. వరంగల్లు ఆజంజాహి మిల్లు కార్మికులతోనూ, కాజీపేట రైల్వే కార్మికులతోను, విద్యార్థులతోనూ కలిసి పనిచేస్తూ మంచి గుర్తింపును పొం దారు. తొమ్మిదవ మహాసభకు అధ్యక్షులుగా ఉన్న మాదిరాజు రామకోటేశ్వరరావు ఆ సమావేశానికి వచ్చిన ప్రభుత్వ అధికారులకు మర్యాదలు చేస్తూ రాజభక్తిని ప్రదర్శించటానికి చేసిన ప్రయత్నం అందరూ అసహ్యించుకొనేటట్లు చేసింది. కాని ఎనిమిదవ ఆంధ్రమహాసభ అధ్యక్షులైన రావి నారాయణరెడ్డి నాయకత్వంలో యువకులు, ఆంధ్రమహాసభ కార్యకర్తలు కమ్యూనిస్టు భావజాలంతో నినాదాలు చేస్తూ, పాటలు, గేయాలు పాడుతూ ఉత్సాహంగా గుంపులు గుంపులుగా ముచ్చ టిస్తూ ధర్మవరంలో గడపటం మాకు ఉత్సాహాన్నిచ్చింది.

నేను, దాయం రాజిరెడ్డి, మా చెల్లి శశిరేఖ, ప్రియంవదలతో పాటు ఇంకా ఇద్దరితో కలిసి ఈ మహాసభకు వెళ్లాను. ఈ సభలో యువకులు 'నిజాం ప్రభుత్వం నశించాలి', నిజాం 'దౌర్జన్యం నశించాలి' అంటూ ఇచ్చిన నినాదాలు నాలో ఉత్తే జాన్ని, ఉద్రేకాన్ని నింపాయి. రష్యా నాజీ జర్మనీతో చేస్తున్న యుద్ధం ప్రజాయుద్ధమని

కమ్యూనిస్టు యువకులు రావి నారాయణరెడ్డి నాయకత్వాన తొమ్మిదవ ఆంధ్ర మహాసభాస్థలిలో ఒక ప్రదర్శనను నిర్వహించారు. దీనిపై ఆంధ్రమహాసభలోని కాంగ్రెసువాదులు ముఖ్యంగా మందుముల నరసింగరావు కొంత రభస చేసినప్పటికీ ఆంధ్రమహాసభ గాంధీవాదాన్ని అంగీకరించలేదు. అంతర్జాతీయ రాజకీయ పరిస్థితులపై ముఖ్యంగా 'ఫాసిజం' ప్రమాదంపై తొమ్మిదవ మహాసభలో మొదటిసారిగా తీర్మానాలు చేయించారు.

తెలంగాణాలో ఆంధ్రమహాసభలు 1930 నుండి జరుపుతున్నా ఆ సభలకు నాయకత్వం వహిస్తున్న వారందరూ మితవాద భూస్వామ్య వర్గకుటుంబాలనుంచి వచ్చినవారే. అందువల్ల వారు విద్యా, సంస్కరణ విషయాలనే చర్చిస్తూ వచ్చారు. చిలుకూరులో 3, 4, 5 జూన్ 1941లో జరిగిన ఆంధ్ర మహాసభలో అధ్యక్షులుగా ఎన్నికైన రావి నారాయణరెడ్డి మొదటిసారి తన అధ్యక్షోపన్యాసంలో తెలంగాణాలోని రైతాంగ సమస్యలతోపాటు నిజాంరాష్ట్ర రాజకీయ సమస్యలు, అంతర్జాతీయ రాజకీయాలు ప్రస్తావించారు.

ఆ తరువాత ఆయన అధ్యక్ష కాలంలో ఆంధ్రమహాసభ తరఫున విద్యావారము (19 నుండి 25 అక్టోబరు 1941 వరకు) బేగారి వారము (25 డిసెంబరు నుండి 1 జనవరి 1942 వరకు), రాజకీయ బంధితుల దినము (డిసెంబరు 25, 1941) జరిగాయి. దాంతో పాటు ఆయన విస్తృతంగా గ్రామాల్లో పర్యటించి చేసిన ప్రచారం రైతాంగంలోను, వ్యవసాయ కూలీల్లోను కదలిక తెచ్చింది.

# రెడ్డిహాస్టల్‌లో ఫ్రీషిప్ సంపాయించాను

నా స్వగ్రామము నల్లగొండ జిల్లా తుంగతుర్తి మండలం కర్విరాల కొత్తగూడెం. మా నాన్న భీమిరెడ్డి రామిరెడ్డి, అమ్మ చొక్కమ్మ. నేను రెండవ సంతానం. నా తోబుట్టువులు నలుగురు. శశిరేఖ, స్వరాజ్యం, సరస్వతమ్మ, కుశలవరెడ్డి. మాది ధనిక భూస్వామ్య కుటుంబమే అయినా మా నాన్నకు మాకన్న పెద్దభూస్వాములతో, దొరలతో తరచూ ఘర్షణలు జరుగుతుండేవి.

జన్నారెడ్డివారు పెద్ద భూస్వాములు. గోరంట్ల భూస్వాములు చిన్న భూస్వాములు. వారిద్దరికి మధ్య ఘర్షణలు జరుగుతూ ఉండేవి. మా నాన్న గోరంట్ల భూస్వాములతో సంబంధం పెట్టుకొన్నారు. అందువల్ల జనంతో కలిసిమెలిసి వుండేవారు. ముఖ్యంగా మధ్య తరగతివారితోను, చిన్నరైతులతోనూ, వ్యవసాయ కూలీలతోనూ ఆయనకు ఎక్కువ సంబంధాలు ఉండేవి.

నా ప్రాథమిక విద్యాభ్యాసం మా స్వగ్రామంలోనే 'పల్లి రాజన్న' దగ్గర జరిగింది. ఆయన వద్ద 'అమరకోశం' చదివాను. నాకు ఆనాడు వందకు పైగా సంస్కృత శ్లోకాలు నోటికి వచ్చేవి. అందువల్ల నాకు తెలుగు సాహిత్యమంటే అభిమానం ఏర్పడ్డది. అయినా, నాల్గో ఫారము చదవటానికి మా తాలూకా కేంద్రం సూర్యాపేట వెళ్ళి ఉర్దూ మీడియంలో చేరాను. ధర్మభిక్షం ఆనాడు విద్యార్థుల కోసం సూర్యాపేటలో హాస్టలు నడుపుతున్నారు.

ఆ తర్వాత ఎనిమిదవ తరగతి చదువుకోసం నల్లగొండకు వెళ్లాను. ఎనిమిది చదువుతున్నప్పుడే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వందేమాతరం ఉద్యమం ప్రారంభమైంది. 1938 సెప్టెంబరులో ఉస్మానియా విశ్వవిద్యాలయం 'బి' హాస్టలులో విద్యార్థులు 'వందేమాతరం' గేయాన్ని పాడారు. దాంతో నిజాంప్రభుత్వం ఆ గేయాన్ని నిషేధించింది. అయినా నిషేధ ఆజ్ఞలను ధిక్కరించి ఎంతో మంది విద్యార్థులు ఆ గేయాన్ని పాడారు. దాంతో ఆ విద్యార్థులను విశ్వవిద్యాలయం నుండి బహిష్కరించారు. వారిని ఏ విశ్వవిద్యాలయం కూడా చేర్చుకోలేదు.

తర్వాత నాగపూరు విశ్వవిద్యాలయం వారు సైన్సు విద్యార్థుల్ని చేర్చుకున్నారు. ఆర్ట్సు విద్యార్థులు జబల్‌పూర్‌లో డిగ్రీలు చేసి వచ్చారు. ఆ సమయంలో విద్యార్థి ఉద్యమం నల్లగొండలోనూ ప్రారంభమైంది. మాతోపాటు ఉండే బెంజిమన్, రామిరెడ్డి ఈ ఉద్యమాన్ని గురించి విద్యార్థులకు వివరించేవారు.

ఆ రోజుల్లో ఆర్యసమాజ్ కార్యక్రమాలు నల్లగొండలో క్రమం తప్పకుండా జరుగుతూ ఉండేవి. వాటిలో నేను పాల్గొనేవాడిని. నా ఎనిమిదవ తరగతి పూర్తి అయిన సమయంలో మా తండ్రి మరణించటంతో ఒక సంవత్సర కాలం వ్యవ సాయం చేశాను. మా ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవడంవల్ల చదువుకోవడం నాకు సాధ్యపడలేదు.

ఆ కాలంలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన మా బంధువు వేణుగోపాలరెడ్డి ప్రోత్సాహంతో మళ్ళీ చదువుకోవాలనే కోరిక కలిగింది. మా తాతగారికి చెప్పినా సహాయం చేయలేకపోయారు.

దానితో నేను హైదరాబాదు రెడ్డిహాస్టల్ ఫ్రీషిప్ (ఉచిత భోజనం)తో పాటు సీటు సంపాదించాలనుకున్నాను. హైదరాబాదులో రాజాబహద్దుర్ వెంకట్రామా రెడ్డిని కలవడానికి వెళ్ళాను. అక్కడ కాపలావాడు నన్ను అడ్డుకున్నాడు. తర్వాత కాపలవాడు ఏమరపాటుగా ఉన్నప్పుడు లోనికి ప్రవేశించి వెంకట్రామారెడ్డి దగ్గరికి వెళ్ళాను.

ఆయన ఎవరు నువ్వు? ఎందుకొచ్చావు? అని అడిగారు.

ఇంతలో కాపలావాడు పరుగెత్తుకొచ్చి 'నేను ఎంత ఆపినా ఆగలేదని' తెలియజేశాడు.

ఎందుకొచ్చావు అని మళ్ళీ నన్ను అడిగారు వెంకట్రామారెడ్డి.

ఫ్రీషిప్ ఇప్పించమని అడిగాను నేను.

'నువ్వేం చదువుతావ్. 'అట్టకట్ట' ఉన్నావు. పొయ్యి మిలటరీలో చేరు' అని ఆయన అన్నారు.

చదువుకోవాలనుందని నేను తెలియజేశాను.

ఆ తర్వాత హాస్టల్ వార్డెన్ ద్వారా కోత్వాల్ వెంకట్రామారెడ్డిని కలిశాను. మా

**End of Preview.**

**Rest of the book can be read @ [http://kinige.com/book/Telangana+Raitanga+Poratam+Bhimireddy+Narasimhareddy+Anubhavalu](http://kinige.com/book/Telangana+Raitanga+Poratam+Bhimireddy+Narasimhareddy+Anubhavalu)**

* * *